కరెంట్ షాక్‌తో ఎలక్ట్రీషియన్ మృతి

సోగాల శ్రీనివాస్(ఫైల్)

దండేపల్లి, ఆగస్టు 25 : దండేపల్లి మండలంలోని లింగాపూర్‌కు చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ సోగాల శ్రీనివాస్(47) కరెంట్ షాక్‌తో మృతి చెందినట్లు ఎస్ఐ ఉదయ్‌కిరణ్ తెలిపారు. కుటుంబ సభ్యులు, ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..పనులకు వెళ్లి శనివారం సాయంత్రం ఇంటికి వచ్చి కూలర్‌ను ఆన్ చేయడంతో చేతికి కరెంట్ షాక్ కొట్టి కింద పడి స్పృహ కోల్పోయాడు. ఇది చూసిన కుటుంబ సభ్యులు హుటాహుటిన సమీపంలోని మేదరిపేటలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మంచిర్యాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భార్య సోగాల వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

దహెగాం, ఆగస్టు 25: మండలంలోని గిరివెల్లి గ్రామానికి చెందిన అల్లూరి శంకర్(63) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. గత నెల 18న మర్రిపల్లి క్రాస్ రోడ్డు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో శంకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మంచిర్యాలకు తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్, అక్కడి నుంచి చంద్రాపూర్, అనంతరం హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో తిరిగి ఇంటికి తీసుకురాగా ఆదివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు అల్లూరి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

వివాహిత ఆత్మహత్య

తాండూర్, ఆగస్టు 25 : తంగళ్లపల్లికి పసులోటి మీన (27) సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తాండూర్ ఎస్ఐ డీ కిరణ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం...తంగళ్లపల్లికి చెందిన పసులోటి మీనకు కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన నరేశ్‌తో 2016 లో ప్రేమ వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. ఆ తర్వాత భార్యా భర్తల మధ్య మనస్పర్థలు వచ్చాయి. పిల్లలను భర్త వద్దే వదిలి మీన తల్లి గారి ఇంటి వద్ద కొన్నేళ్లుగా ఉంటున్నది. ఈ క్రమంలో ఒంటరితనంతో మనస్తాపంతో శనివారం సూపర్ వాస్మోల్ తాగడంతో చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా రాత్రి 11.30 గంటలకు మరణించిందని ఆమె తల్లి కమలాదేవి ఆదివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

కోతుల దాడిలో ఒకరికి గాయాలు

జన్నారం, ఆగస్టు 25 : మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన పొడేటి పోచాగౌడ్‌పై ఆదివారం కోతుల దాడి చేయడంతో చేతికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల దవాఖానకు తరలించారు. కోతులు ఇండ్ల ల్లోకి చొరబడి నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు, వంట పాత్రలు ఎత్తుకెళ్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కోతుల బెడద నివారించాలని కోరుతున్నారు.

ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

దండేపల్లి, ఆగస్టు 25: దండేపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం పద్మశాలీ భవన్‌లో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కుంచె ప్రసాద్, అధ్యక్షుడిగా బండి రవిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల రాజన్న, ఉపాధ్యక్షుడిగా మెంగని శ్రీనివాస్, బూసిరాజు రాజన్న, కార్యదర్శిగా షరీఫ్, సంయుక్త కార్యదర్శిగా ఎస్పీ హరీశ్, కోశాధికారిగా మోదంపురం వెంకటేశ్, ప్రచార కార్యదర్శిగా ఎనగందుల సత్యం, అధికార ప్రతినిధిగా చక్రపాణి, సలహాదారులుగా గోపతి శ్రీనివాస్, గాలిపల్లి వెంకటపతి, గడ్డం సత్తన్న, సభ్యులుగా అల్లంల కుమారస్వామి, బచ్చల సుభాష్, సద్దాంలు ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించారు.

నేతకాని సంక్షేమ సంఘం పానకల్ కమిటీ

జన్నారం, ఆగస్టు 25 :పానకల్ పట్టణ నేతకాని సంక్షేమ సంఘం నూతన కమిటీని మండల కేంద్రంలో ఆదివారం నేత కాని సంఘం రాష్ట్ర నాయకులు తాళ్లపెల్లి రాజేశ్వర్, బొర్లకుంట ప్రభుదాస్, జాడి వెంకట్, జే మల్లయ్య సమక్షంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బట్టి లక్ష్మణ్, అధ్యక్షుడిగా దుర్గం వసంత్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా జాడి రాజన్న, ప్రధాన కార్యదర్శిగా బట్టి రవీందర్, కోశాధికారిగా బీ శంకర్, సంయుక్త కార్యదర్శిగా బీ బానయ్య, ప్రచార కార్యదర్శిగా జాడి సురేందర్, కార్యవర్గ సభ్యులుగా నాగరాజ్, జాడి గంగన్న, జే శ్రీనివాస్, డీ లక్ష్మణ్, డీ సత్యనారాయణ, సలహాదారులుగా ఎస్ పెద్దన్న, బీ రాజలింగు ఎన్నికైనట్లు తెలిపారు.

ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకులు

దండేపల్లి, ఆగస్టు 25: దండేపల్లి మండలంలోని కాసిపేట గ్రామానికి చెందిన ఆవుల విమల ఇటీవల భర్త చేతిలో హత్యకు గురైంది. తండ్రి జైలు పాలు కావడం, తల్లి మరణించడంతో అనాథలైన చిన్నారులకు హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకులు రూ.5వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకులు కల్లెం రాజన్న, అప్పాల సునీల్, బక్కశెట్టి వెంకటేశ్, లక్కాకుల వెంకటేశ్, మదాసు వెంకటేశ్, తదితరులు ఉన్నారు. అలాగే గూడెం గ్రామానికి చెందిన మర్రిపెల్లి సత్తన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా స్థానిక యూత్ సభ్యులు రూ.7500 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.

పాఠశాల అటెండర్‌కు సాయం

దండేపల్లి, ఆగస్టు 25: దండేపల్లి మండలంలోని రెబ్బెన్‌పెల్లి జిల్లా పరిషత్ పాఠశాల అటెండర్‌కు 2005-2006 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందించారు. అటెండర్ శనిగారపు రాజలింగు పక్షవాతంతో మంచాన పడిన విషయం తెలుసుకున్న విద్యార్థులు ఆదివారం ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉన్నారు.

ఏవో, ఏఈవోలకు సన్మానం

ఏవో, ఏఈవోను సన్మానిస్తున్న షాపుల యజమానులు, నాయకులు, రైతులు

కోటపల్లి, ఆగస్టు 25 : కోటపల్లి మండల వ్యవసాయ అధికారి మహేందర్, ఏఈవో శేఖర్ బదిలీ కాగా కోటపల్లి రైతువేదికలో ఆదివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఏవో మహేందర్, ఏఈవోగా శేఖర్ సేవలను అభినందిస్తూ ఫెర్టిలైజర్ దుకాణాల యజమానులు, నాయకులు, సిబ్బంది, రైతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుర్రం రాజన్న, గట్టు లక్ష్మణ్ గౌడ్, కుమ్మరి సంతోష్, మహేశ్ ప్రసాద్, చంద్రగిరి శంకరయ్య, మారిశెట్టి తిరుపతి, మారిశెట్టి విద్యాసాగర్, పడాల శ్రీనివాస్, పుట్ట పున్నం, వెన్నపురెడ్డి సతీశ్ రెడ్డి, ఏఈవోలు అనూష, వైష్ణవి, రాజ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

విష్ణువర్ధన్‌రావుకు 'ఐకాన్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం

అవార్డు అందుకుంటున్న విష్ణువర్ధన్‌రావు

నస్పూర్, ఆగస్టు 25 : మంచిర్యాల జిల్లాలో వేలాది మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చి విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన ప్రముఖ విద్యావేత్త రాపోలు విష్ణువర్ధన్‌రావుకు ప్రతిష్టాత్మక ఎడ్యుకేషన్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్ 2024 పురస్కారం లభించింది. యూనివర్సల్ మెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని దీ పార్క్ హోటల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రివిలేషన్ స్కూల్ కరస్పాండెంట్ రాపోలు విష్ణువర్ధన్‌రావు పురస్కారాన్ని ఓమోటెక్ సీఈవో డాక్టర్ శేఖర్ జైన్, యూనివర్సల్ మెంటర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు సందీప్‌గులాటి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రావును మంచిర్యాలలోని పలువురు విద్యావేత్తలు, మేధావులు, అధికారులు, పాఠశాలల ప్రిన్సిపాళ్లు అభినందించారు.

వెల్డింగ్ షాప్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

సీసీసీ నస్పూర్, ఆగస్టు 25: నస్పూర్ పట్టణ వెల్డింగ్ షాప్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం సీసీసీ నస్పూర్‌లో ఎన్నుకున్నారు. కమిటీ ఎన్నికకు ముందు వెల్డింగ్ షాప్ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం కొత్త కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పిట్టల రవి, గౌరవ అధ్యక్షుడిగా ఎండీ యూసుఫ్, ఉపాధ్యక్షుడిగా రామగిరి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా ఎండీ సజ్జు, కార్యదర్శిగా ఎండీ ఖలీల్, కోశాధికారిగా రమేశ్‌తో పాటు మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పిట్టల రవి మాట్లాడుతూ నస్పూర్ ప్రాంత వెల్డింగ్ షాపు యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించి వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా కొత్త వెంకటేశ్వర్లు

కొత్త వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న నాయకులు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 25: ఆర్యవైశ్య మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కొత్త వెంకటేశ్వర్లుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరావతి లక్ష్మీనారాయణ అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం కొత్త వెంకటేశ్వర్లును మహాసభ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహాసభ ఉపాధ్యక్షుడు నల్మాసు కాంతయ్య, రాష్ట్ర కార్యదర్శి ముక్త శ్రీనివాస్, జిల్లా మాజీ అధ్యక్షుడు రేణికుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నస్పూర్, ఆగస్టు 25 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ నెక్స్ట్ జెన్ ప్లే స్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఉపాధ్యక్షుడు రాజేంద్రపాణి, ఉపేందర్, అంబాల రాజ్‌కుమార్, రామకృష్ణ, కరెస్పాండెంట్లు మ మత, మానస తదితరులు పాల్గొన్నారు.

కౌటాల, ఆగస్టు 25 : మండల కేంద్రంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు యాదవ సంఘం మండల అధ్యక్షుడు బట్ట మేకల గట్టయ్య తెలిపారు. కౌటలలోని రామాలయం సమీపంలో నిర్వహించనున్న కృష్ణాష్టమి వేడుకలకు యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్ రావు రానున్నట్లు, మధ్యాహ్నం 1.30 గంటలకు శ్రీ కృష్ణుడి జెండా ఆవిష్కరణ అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి మండలంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విజృంభిస్తున్న విషజ్వరాలు

కోటపల్లి మండలం కొల్లూరులో వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

నెన్నెల : ఆవుడంలో జ్వరంతో మంచాన పడిన వృద్ధురాలు

నెన్నెల, ఆగస్టు 25 : నెన్నెల మండలంలోని ఆవుడం గ్రామంలో వారం రోజులుగా విషజ్వరాలు విజృంభించడంతో గ్రామస్తులు మంచంపట్టారు. ప్రతి ఇంటిలో ఇద్దరు లేదా ముగ్గురు జ్వరాలు, కీళ్లనొప్పులతో బాధపడుతున్నారు. కొందరు పట్టణాలకు వెళ్లి ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స పొందుతుండగా మరి కొందరు స్థానిక ఆర్ఎంపీల వద్ద చికిత్స పొందుతున్నారు. వైద్యాధికారులు స్పందించి గ్రామంలో మెరుగైన వైద్య సేవలందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కొల్లూరులో వైద్య శిబిరం

కోటపల్లి, ఆగస్టు 25 : కోటపల్లి మండలంలోని కొల్లూరులో జ్వరాలు విజృంభిస్తుండడంతో అప్రమత్తమైన అధికారులు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కోటపల్లి పీహెచ్‌సీ డాక్టర్ అరుణ శ్రీ ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. జ్వర పీడితుల నుంచి రక్తనమూనాలను సేకరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నుంచి రక్షణ కోసం దోమ తెరలను వాడాలని సూచించారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఇక్కడ హెల్త్ సూపర్‌వైజర్లు ఇందిరగాంధీ, విజయ నిర్మల, ఏఎన్ఎంలు విజయ, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్షింపూర్‌లో..

వాంకిడి, ఆగస్టు 25 : వాంకిడి వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో మండలంలోని లక్ష్మింపూర్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు నివారణ చర్యలు, పరిసరాల, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హెచ్ ఈవో రవిదాస్ అవగాహన కల్పించారు. నలుగురికి రక్త నమూనాలు సేకరించారు. అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ ప్రమోద్, ఏఎన్ఎం పుష్ప, ఆశ పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రబలుతున్న జ్వరాలు

• సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

కోటపల్లి మండలం కొల్లూరులో పర్యటిస్తున్న సీపీఎం నాయకులు

కోటపల్లి, ఆగస్టు 25 : అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతోనే కోటపల్లి మండలంలోని కొల్లూరు గ్రామంలో జ్వరాలు ప్రబలుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. మండలంలోని కొల్లూరు గ్రామంలో జ్వరాలు ప్రబలుతుండగా, ప్రభుత్వం, అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తూతూ మంత్రంగా వైద్య శిబిరాలు నిర్వహించడం, గ్రామంలో పారిశుధ్య చర్యలు కానరాకపోవడంతోనే వ్యాధులు ప్రబలుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొడంకి చందు, నాయకులు ఉమారాణి, నాగజ్యోతి, సిడం సమ్మక్క, నగేశ్, చంద్రన్న, మధు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీపీ మండల్ జయంతి

• చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన బీసీ సంఘం నాయకులు

మంచిర్యాల (ఏసీసీ) : బీపీ మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మందమర్రి రూరల్,ఆగస్ట్25: బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత బీపీ మండల్‌కే దక్కుతుందని బీసీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం బిందేశ్వర్ ప్రసాద్ మండల్(బీపీ మండల్) జయంతిని మండలంలోని అందుగులపేట బస్ స్టాప్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 1979-80లో బీసీ మండల్ చైర్మన్‌గా బీసీల అభివృద్ధికి అప్పటి కేంద్ర ప్రభుత్వానికి 40 సిఫార్సులు చేస్తే అందులో ఒకే సిఫార్సును అమలు చేసిందన్నారు. అది కూడా 1990లో అమలు చేశారని తెలిపారు. బీసీలకు 27శాతం రిజర్వేషన్ రావడం ఆయన కృషితోనేనని కొనియాడారు. కుల జనగణన జరిగితే బీసీలకు మరింత న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలిపాక రమేశ్, వడ్నాల కొమురయ్య, చేగొండ సత్యనారాయణ,శేషయ్య, సమ్మయ్య, ఏనుగుల మహేశ్, రమేశ్ పాల్గొన్నారు.

మంచిర్యాల (ఏసీసీ), ఆగస్టు 25: బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీపీ మండల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఇక్బాల్ అహ్మద్ నగర్‌లో జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కేంద్రంలోని మోడీ సర్కారు బీసీ జనాభా లెక్కింపు నుంచి తప్పించుకోవాలని చూస్తున్నదని విమర్శించారు. బీపీ మండల్ సిఫార్సులతో అప్పుడు రిజర్వేషన్లు వచ్చాయని, ప్రస్తుతం అవి నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వడ్డేపల్లి మనోహర్, గుమ్ముల శ్రీనివాస్, నరెడ్ల శ్రీనివాస్, కనుకుంట్ల మల్లయ్య, కర్రి లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్ట్ 25: జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ భవన్‌లో ఆదివారం బీపీ మండల్ జయంతిని నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్ బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీలకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూపునర్ రమేశ్, ఉపాధ్యక్షుడు పురుషోత్తం బాలేశ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగడి మారుతి, రైతు సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డల శంకర్ , జిల్లా కార్యదర్శి మిట్ట తిరుపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రుకుమ్ ప్రహ్లాద్, సిడమ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

మందమర్రి రూరల్ : నివాళులర్పిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్ టౌన్ : మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్

వేతనాలివ్వాలని మిషన్ భగీరథ కార్మికుల ధర్నా

సైట్ ఇన్‌చార్జి ఆదర్శ్‌కు వినతి పత్రం అందజేస్తున్న మిషన్ భగీరథ కార్మికులు

జైనూర్, ఆగస్ట్ 25: ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలంటూ మిషన్ భగీరథ కార్మికులు ధర్నా చేశారు. వేతనాలివ్వకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆదివారం జైనూర్ మండలంలోని బూసిమెట్ట పంప్ హౌస్ వద్ద మిషన్ భగీరథ కార్మికులు నిరసన తెలిపారు. వేతనాలు వచ్చేవరకు విధులకు రాబోమని సైట్ ఇన్‌చార్జి ఆదర్శ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జైనూర్ సిర్పూర్ (యూ) లింగాపూర్ మండలాల కార్మికులు పాల్గొన్నారు.

రేపు ఏజెన్సీ బంద్‌ను విజయవంతం చేయాలి

• ఆదివాసీ సంఘాల ఐకాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనక యాదవరావ్

జైనూర్, ఆగస్ట్ 24: ఈ నెల 27న చేపట్టనున్న ఏజెన్సీ బంద్‌ను విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘాల ఐకాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనక యాదవరావ్ పేర్కొన్నారు. జైనూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న రాష్ట్రంలోని అన్ని ఏజెన్సీ మండలాల్లో పిలుపునిచ్చిన బంద్‌కు సహకరించాలని కోరారు. ఏజెన్సీ ఆదివాసీల రక్షణకు ఉన్నచట్టాలను ప్రభుత్వం, పాలకులు పకడ్బందీగా అమలు చేయడం లేదని విమర్శించారు, ఆదివాసీల సంక్షేమానికి కృషి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్టీ జాబితా నుంచి వలస లంబాడీలను తొలగించాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏల ద్వారా మెగా డీఎస్సీ ప్రకటించాలని, జీవో నం.3 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరుద్ధరించాలని ఐటీడీఏలలోని బ్యాక్ లాగ్ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా గిరిజన ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఏజెన్సీ సివిల్ కోర్టులో ఐటీడీఏ పీవోకి భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారాలు ఇవ్వాలని, ట్రైబల్ అడ్వజరీ కమిటీ ఏర్పాటు చేసి ఆదివాసీ హక్కుల అమలుకు చట్టాలను రూపొందించాలన్నారు. ఏజెన్సీ ప్రాంత ఆదివాసుల 1/70, పెసా చట్టాలు ఇప్పటికీ సరైన రీతిలో అమలు కావడం లేదన్నారు. చట్టాలను అమలు చేయని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో ఇతరుల వలసలను ఏజెన్సీలో ప్రభుత్వాలు అరికట్టాలని, ఐటీడీఏలోని 29 శాఖల్లో ఆదివాసీల చట్టాలను అమలు పరిచి ఆదివాసీలు ఉన్న జీవోలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రత్యేక చట్టాలను అమలు పరిచి ఆదివాసీలకు ఉద్యోగ ఉపాధి, ఇతర అవకాశాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మడావి భీంరావు, మెస్రం బాదిరావు సార్మేడి, ఏఎస్పీ జిల్లా ప్రతినిధి కుమ్రం దుందేరావు తదితరులున్నారు.

తుడుం దెబ్బ ఆధ్వర్యంలో..

తిర్యాణి.ఆగస్టు 27: ఈనెల 27 న తుడుం దెబ్బ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఏజెన్సీ బంద్‌ను విజయవంతం చేలయాలని తుడుం దెబ్బ డివిజన్ అధ్యక్షుడు గేడం సుభాష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోనీ కుమ్రం భీం చౌరస్తాలో ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత రక్షణకు చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ ఈ నెల 27 న ఏజెన్సీ ప్రాంత బంద్ కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ బంద్‌కు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థి సంఘాల నాయకులు, యువతీ యువకులు, కార్మిక కర్షక కళాకారులు, ఆదివాసీ సంఘాల నాయకులతో పాటు వ్యాపారస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్ట్ 25: ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించనున్న ఏజెన్సీ బంద్ ను విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా కన్వీనర్ కోవ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ బంద్‌లో అన్ని విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజలు, వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కెరమెరి, ఆగస్టు 25 : ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 27న కెరమెరి మార్కెట్ సంపూర్ణంగా బంద్ పాటించి సహకరించాలని ఆ సంఘం సీనియర్ నాయకుడు కనక ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం పోరు గ్రామాల యువజన సంఘం అధ్యక్షుడు పెందోర్ రాజేశ్వర్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు సెడ్మాకి తుకారాం, ఆదివాసీ మండల నాయకుడు తొడసం జగన్నాథ్‌రావ్ పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానం అమలు చేయాలి

కాగజ్‌నగర్, ఆగస్టు 25: ఉద్యోగులకు పాత పింఛన్ విధానం అమలు చేయాలని టీటీయూ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖమర్ డిమాండ్ చేశారు. సీపీఎస్ స్థానంలో ఏకీకృత పింఛన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధానాన్ని మసీపూసీ మారేడుకాయ చేయడమేనని, ఆ విధానాన్ని అంగీరించబోమన్నారు. 25 ఏళ్లు సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50 శాతం పింఛన్ గ్యారెంటీ చేస్తున్నట్లు, మరణించిన ఉద్యోగుల కుటుంబానికి 60 శాతం ఫ్యామిలీ పింఛన్ ఇస్తామని ప్రకటించినప్పటికి చందాతో కూడిన పింఛన్ పథకాన్ని రద్దు చేసే విషయం ప్రస్తావించకపోవడం సరి కాదన్నారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఒక్క పైసా చందా చెల్లించకుండా సర్వీసును బట్టి 50 శాతం పింఛన్ ఇచ్చే పాత విధానం అమలు చేయాలన్నారు.

ఆదర్శ పాఠశాలకు ప్రతిభా పురస్కారం

పురస్కారం అందుకుంటున్న ప్రిన్సిపాల్

సిర్పూర్(యూ),ఆగస్టు 25: మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు ప్రతిభా పురస్కారం లభించింది. గత ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను పాఠశాల విద్య రాష్ట్ర డైరెక్టర్ ఈవీ నరసింహరెడ్డి హైదరాబాద్‌లో శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటస్వామికి ప్రతిభ పురస్కారాన్